క్లుప్తంగా

వైద్యశాల అభివృద్ధి ప్రశంసనీయం


నూతన గదులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కంభం: పేదప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం పెద్దపీట వేసిందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. గతంలో 30 పడకలుగా ఉన్న కంభం ప్రభుత్వ వైద్యశాలను 50 పడకలుగా అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో రూ. 3 కోట్లతో నూతన గదులను, ల్యాబ్స్‌ను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేడు వైద్యశాల పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ యస్.యస్ మూర్తి మాట్లాడుతూ నవంబరు చివరికల్లా వైద్యశాలలో పూర్తిస్థాయిలో స్పెషలిస్టులు అందుబాటులో వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, తహసీల్దార్ శైలేంద్ర నాథ్, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచులు బత్తుల తిరుపాలమ్మ (రజని), పల్నాటి బోడయ్య, మహబూబ్‌పీరా, రసూల్, గొంగటి చెన్నారెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, వెంకటేశ్వర్లు, వైద్యులు పాల్గొన్నారు.

నూతన సబ్ స్టేషన్ ప్రారంభం


తురిమెల్లలో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: నూతన సబ్‌స్టేషన్‌లు నిర్మించడం ద్వారా రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో మూడు కోట్లతో నిర్మించిన 32/11 సబ్‌స్టేషన్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా తురిమెల్ల, మదారుపల్లి, నర్సిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలకు, రైతులకు విద్యుత్ సమస్యలు తొలగిపోయి నాణ్యమైన విద్యుత్ లభిస్తుందన్నారు. 5 నూతన సబ్‌స్టేషన్‌ల ఏర్పాటుకు టెండర్లను పిలవనున్నామన్నారు. ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌ఈ కేవీజీ సత్యనారాయణ, ఆపరేషన్ డీఈ పీవీ నాగేశ్వరరావు, అధికారులు, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్ సుభద్ర, యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, తహసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీఓ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

23న సాయి విగ్రహ ప్రతిష్ట

రాచర్ల: ఈ నెల 23వ తేదీ సోమవారం షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యాక్రమాన్ని నిర్వహిస్తామని మందిర కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. స్వామి గ్రామోత్సవం, ఆదే రోజు సాయంత్రం 4 గంటలకు కోలాటం కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలి

ముండ్లమూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఎంపిక చేసే పనులు అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా ఉండాలని డ్వామా నాణ్యతా నియంత్రణ అధికారి శాంతారావు తెలిపారు. స్థానిక వైఎస్సార్ కేపీ కార్యాలయంలో గురువారం తాళ్లూరు, ముండ్లమూరు మండలాల ఉపాధి సిబ్బందికి పనుల గుర్తింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 97 రకాల పనులు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. 2024–2025 సంవత్సరానికి చేపట్టే పనుల ఎంపిక కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతరావు, సూపరింటెండెంట్ వజ్జా శ్రీనివాసరావు, ఏపీఓ మురళి, ఈసీ ప్రసాద్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, వ్యవసాయ సహాయకులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహిళా రైతు సంఘాలకు బ్యాంకు రుణాలు

తాళ్లూరు (ముండ్లమూరు): మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు గురువారం మూడు కోట్ల రూపాయల రుణాలు అందజేశారు. తాళ్లూరు కెనరా బ్యాంకు పరిధిలోని 60 గ్రూపులకుగానూ ఈ రుణాలు మంజూరు చేసినట్లు మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలో 146 మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఉన్నాయన్నారు. వీటైనంత త్వరలో మిగిలిన మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు కూడా బ్యాంకు రుణాలిస్తామని తెలిపారు. బ్యాంకులు మంజూరు చేసిన రుణాలను మహిళా రైతులు పంటల సాగుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎం దేవరాజ్, బ్యాంకు అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తాళ్లూరు ఎస్సై

తాళ్లూరు (ముండ్లమూరు): తాళ్లూరు నూతన ఎస్సైగా వైవీ రమణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై ప్రేమ్‌కుమార్‌ను వీఆర్‌కు పంపారు. ఆయన స్థానంలో కొండపి ఎస్సైగా పనిచేస్తున్న రమణయ్యను బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని రమణయ్య తెలిపారు. ఆయనను పలువురు సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.


పోలవరంలో వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎంపీపీ, జేసీఎస్ కన్వీనర్


పడమరగంగవరంలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు


దొనకొండలో పోషకాహారాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ


తలమళ్లలో మందులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

పేదలకు ఉన్నత వైద్యం

ముండ్లమూరు: గ్రామాల్లోని ప్రతి పేదవాడికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి తెలిపారు. మండలంలోని పోలవరం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతిస్తూ 3,500 వ్యాధులను వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చిందన్నారు. ఎన్నడూలేని విధంగా మరో అడుగు ముందుకేసి గ్రామ స్థాయిలోనే నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేస్తోందన్నారు. అనంతరం 375 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కంటి వైద్యుడు నరసింహారావు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, సర్పంచ్ నంబూరి లీలమ్మ, ఎంఎల్‌ఓ నాగమల్లేశ్వరరెడ్డి, ఎంపీడీఓ హనుమంతరావు, వైద్యాధికారులు జ్యోతి, మధుశంకర్, రిమ్స్ వైద్యులు ఫిరోజ్ అన్వర్, ప్రియాంక, హెచ్‌ఈ కేపీ రాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌ది ప్రజారంజక పాలన...

కురిచేడు: ప్రజలు అడగకుండానే వారి అవసరాలు తీర్చేలా ప్రజారంజక పాలనను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి అన్నారు. మండలంలోని పడమరగంగవరం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకు సంక్షేమ పథకాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ బాధ్యత కూడా తీసుకుని ఒక యజ్ఞంలా ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, సర్పంచ్ కాసు భాస్కరరెడ్డి, అలవలపాడు సర్పంచ్ వీరగంధం శాంత, మండల ఉపాధ్యక్షురాలు అన్నెం అరుణ, ఎంపీడీఓ బి.శంకరరావు, డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారి సుధారాణి, ఎం.రామకృష్ణారెడ్డి, పీ ఏడుకొండలురెడ్డి, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం.. జగనన్న ఆరోగ్య సురక్ష...

దొనకొండ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు పేదలకు వరమని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి తెలిపారు. స్థానిక సచివాలయం–1లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీతో పాటు తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్ పాల్గొన్నారు. ఐసీడీఎస్ వారు తయారు చేసిన పోషకాహారాన్ని పరిశీలించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ గుంట పోలయ్య, వైద్యాధికారి ఎం.సునీత, పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణమూర్తి, వీఆర్‌ఓ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వరం

మార్కాపురం టౌన్: జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తోందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సాధనా జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కమీషనర్ గిరికుమార్, డీఈ సుభానీ, కౌన్సిలర్లు పుష్పలత కృష్ణారెడ్డి, ముంగమూరి శ్రీనివాసులు, డాక్టర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రకోట శిబిరంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

పొదిలి రూరల్: మండలంలోని తలమళ్ల సచివాలయం వద్ద వైద్య శిబిరాన్ని తహసీల్దార్ అశోక్‌రెడ్డి పర్యవేక్షించారు. అంగన్‌వాడీ స్టాల్స్ పరిశీలించారు. 491 ఓపీలు రాగా అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈఓఆర్డీ కృష్ణ, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు, సర్పంచ్ వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలోని గురిజేపల్లి వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి పర్యవేక్షించారు. వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, డీఎల్‌డీవో బి.వి.ఎస్.సాయికుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.


గురిజేపల్లిలో సురక్ష కిట్లు అందజేస్తున్న అధికారులు, నాయకులు

పెద్దదోర్నాల: మండలంలోని రామచంద్రకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంటా రమణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ యేబు, తహసీల్దార్ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకులు గుమ్మా యల్లేష్, వెన్నా వెంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని యండ్రపల్లిలో వైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి పర్యవేక్షించారు. సుమారు 250 మందిని వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు వాగ్యానాయక్, సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మీనరసమ్మ, తహసీల్దార్ దాసు, ఎంపీడీఓ మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల ప్రచార కార్యదర్శి రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మార్కాపురంలో గజలక్ష్మి రూపంలో ..


గొట్లగట్టు రామాలయం లో అమ్మవారు


పుల్లలచెరువులో లలితా త్రిపురసుందరీ దేవిగా..


సోమవారిపేటలో శ్రీమహా చండిదేవిగా చౌడేశ్వరీ దేవి


గిద్దలూరు: అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు


కంభంలో అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు


కురిచేడులో కాశీవిశాలాక్షి అలంకరణలో జ్ఞానప్రసూనాంబ

గజలక్ష్మి రూపంలో రాజ్యలక్ష్మి దర్శనం

మార్కాపురం టౌన్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. తీర్థప్రసాదాలు అందించారు.

తర్లుపాడు: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కేతగుడిపి కేదారేశ్వర ఆలయంలో పార్వతీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు, పెదారికట్ల, కొనమిట్ల, రేగడపల్లి గ్రామాల్లో అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవి, అన్నపూర్ణదేవి, ఛండీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

త్రిపురాంతకం: బాలా త్రిపుర సుందరీ దేవి, పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు పూజలు చేశారు. వారికి అర్చకులు ప్రసాదశర్మ, విశ్వనారాయణశాస్త్రి ఆశీర్వచనం అందించారు. 600 గ్రాముల బరువైన ఆరు వెండి ప్లేట్లను ఈఓకు శిద్దా అందజేశారు.

పెద్దదోర్నాల: లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. గ్రామదేవత పోలేరమ్మ ఆలయంలో భక్తులు పూజలు చేశారు.

పుల్లలచెరువు: లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.

బేస్తవారిపేట: స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని గురువారం గజలక్ష్మీదేవిగా అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కురిచేడు: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా ఐదోరోజైన గురువారం కాశీవిశాలాక్షిగా స్థానిక జ్ఞానప్రసూనాంబ భక్తులకు దర్శనమిచ్చారు. గంగాభవానీగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి దర్శనమిచ్చారు.

శాకంబరిగా ఈశ్వరీదేవి...

దొనకొండ: స్థానిక ఆనందాశ్రమంలో శాకంబరిగా ఈశ్వరీదేవి దర్శనమిచ్చారు. శుక్రవారం జ్ఞాన సరస్వతిగా దర్శనం ఇవ్వనున్నట్లు భైరవానంద స్వామి తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.


త్రిపురాంతకం ఆలయానికి వెండి ప్లేట్లు అందిస్తున్న శిద్దా రాఘవరావు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు గురువారం భక్తులకు అన్నపూర్ణదేవి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు.

కంభం: స్థానిక అమ్మవారిశాలలో అమ్మవారు గజలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పాట కచేరీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

పెద్దదోర్నాల: దైవదర్శనం నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులకు అకస్మాత్తుగా ఆటో అడ్డుగా రావటంతో ద్విచక్రవాహనం గుంతలో పడి వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని కొత్తూరు వద్ద చోటు చేసుకుంది. ఈ సంఘటనలో నంద్యాల జిల్లా సుండిపెంటకు చెందిన తలారి రాములు, రాములమ్మలు తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటనకు సంబంధించిన వివరాల మేరకు..సుండిపెంటకు చెందిన దంపతులు తలారి రాములు, రాములమ్మలు మండల పరిధిలో ఉన్న మంతనాలమ్మ గిరిజన గూడెంలో ఉన్న మంతనాలమ్మ దర్శనానికి ద్విచక్రవాహనంపై బయలు దేరారు. ఈ క్రమంలో కొత్తూరు వద్ద ఎదురుగా ఆటో రావటంతో వీరి ద్విచక్ర వాహనం అదుపు తప్పి గుంతలో పడటంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఉప్పలపాడు సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

గడప గడపలో సంక్షేమ కాంతులు


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ, ఉడుముల


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ప్రతి గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం గొట్లగట్టు, తుంగనగర్ బీసీ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ కోటపాటి వెంకటకొండయ్యతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని వివరించి, సమస్యలు తెలుసుకున్నారు. తొలుత ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఉడుముల కాశిరెడ్డి, గాడి కోనేటిరెడ్డి, గోనుగుంట్ల శ్రీనివాసులు, ఎన్ వెంకటేశ్వర్లు, ఎన్ ప్రసాద్, ఏడుకొండలు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

సచివాలయం, ఆర్బీకే ప్రారంభం

గొట్లగట్టులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే పాలన నినాదంతో సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజీదా, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, పశువైద్యాధికారి రాజ్యలక్ష్మి, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, పీఆర్ ఏఈ నిరంజన్, కార్యదర్శి ప్రసాద్, వీఆర్‌ఓ దిలీప్‌కుమార్, సొసైటీ చైర్మన్లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు గోనుగుంట్ల శ్రీనివాసులు, ఉప్పుటూరి పెదవెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు బత్తుల మాలకొండయ్య, పొదిలి వెంకటేశ్వర్లు, నాగం బాలగురవయ్య, వెస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, సచివాలయ కన్వీనర్లు అనుకు ఏడుకొండలు, ఎస్.వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఉడుముల రామానారాయణరెడ్డి, పార్టీ నాయకులు దొంతిరెడ్డి కాశిరెడ్డి, దారక మల్లి, ఉబ్బరపు చినకాశయ్య, ఎన్.ప్రసాద్, డి.వెంకటేశ్వర్లు, ఉన్నం శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి

యర్రగొండపాలెం: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఆయా ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఎంపీడీఓ వై.వి.నాగేశ్వరప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.విజయకుమార్, డీటీ విజయ భాస్కర్, ఎంఈవోలు.ఆంజనేయులు, మల్లూనాయక్, హెచ్‌వో పి.ఆదిరెడ్డి, ఏవో శేషిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ అంజిరెడ్డి, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజ, వైద్యాధికారులు షేక్ నాయబ్‌రసూల్, మంత్రూనాయక్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

25న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

రాచర్ల: మండలంలోని అకవీడులో నూతన షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఈ నెల 25న రాష్ట్రస్థాయి సీనియర్ ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు మందిర కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్న ఎడ్ల యజమానులు మంగళవారం సాయంత్రం 7 గంటల లోగా ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.60 వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడో బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 95151 79210, 9959640681 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అధికారులు సమస్యలపై దృష్టి పెట్టాలి

బేస్తవారిపేట: అధికారులు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాలులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బ్రేక్‌డౌన్ ఎక్కువ అవుతోందని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు విద్యుత్ ఏఈ సన్యాసిరావును ప్రశ్నించారు. రెట్లపల్లె ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు తెగిపడుతున్నాయని, మోక్షగుండం వైద్యశాలకు రెండు విద్యుత్ స్తంభాలు వేయాలని కోరారు. సెట్ హెడ్ కానిస్టేబుల్ వాసుదేవరెడ్డి, ఏఓ జక్కం మెర్సీ, ఎంపీడీఓ సావిత్రి, తహసీల్దార్ డీవీబీ వరప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం: దసరా పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారు పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పట్టణ ఎస్సై కోటేశ్వరరావు, రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ గురువారం సూచించారు. ఊర్లకు వెళ్లేవారు విలువైన బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, తమకు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసు నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ ఎల్‌హెచ్‌ఎమ్‌ఎస్ యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

CHANGE OF NAMES

I KONDA LAKSHMI KIRANMAI D/o RAJASEKHAR REDDY, resident at 5-379, L.P road, Darsi, Prakasam, Andhra Pradesh - 523247, declare that name of my father and mother has been wrongly written as K RAJASEKHARA REDDY and RATNAM in all my educational documents and KONDA VENKATA RATHNAMMA in my birth certificate. The actual name of my father and my mother are KONDA RAJASEKHAR REDDY and KONDA VENKATARATNAM respectively, which may be amended accordingly for all records purpose.

రీ సర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం


భూ హక్కులు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం కోసం ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి జగనన్న భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తోందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో గురువారం ఇటీవల రీసర్వే పూర్తి చేసుకున్న వారికి భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రీసర్వేలో రైతుకు పూర్తి మేలు జరుగుతోందన్నారు. తహసీల్దార్ శైలేంద్రనాథ్, రీసర్వే డీటీ స్వాతి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లిజ్యోతి, సర్పంచులు బత్తులతిరుపాలమ్మ (రజని), బోడయ్య, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీ

పొదిలి రూరల్: ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కె.శీనారెడ్డి పేర్కొన్నారు. గురువారం పొదిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజావేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్వామా పీడీ మాట్లాడుతూ.. పొదిలి మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో చేసిన 863 పనులకు రూ.7,67,23,690 ఖర్చు చేశారని, వీటిపై సోషల్ ఆడిట్ బృందాలు సామాజిక తనిఖీ నిర్వహించాయన్నారు. చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల్లో చేసిన పూడికతీత పనుల్లో కొలతలు వ్యత్యాసం ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీరాణి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పీ మన్మధరావు, ఏపీఓలు వెంకటరావు, బుల్లెన్నరావు, డీఆర్పీలు, ఈసీ, టీఏలు, సీఓలు, ఎఫ్‌ఏలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఐఓ ఆవిర్భావ దినోత్సవం

గిద్దలూరు రూరల్: దేశంలో 41 సంవత్సరాలుగా ఎస్ఐఓ చురుగ్గా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందిందని ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ ఖదీర్‌బాష అన్నారు. పట్టణంలోని చిన్నమసీదు ఆవరణలో ఎస్ఐఓ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తాము భావితరాల విజేతలం అనే పేరుతో విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వాటిని మెరుగుపరిచి తీర్చిదిద్దేవిధంగా ఖురాన్ పారాయణం, అజాన్, ఇస్లామిక్ స్పీచ్ వంటి వాటితో పాటుగా ఇస్లామిక్ నాటకాలపై అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షుడు చాంద్ బాష, గిద్దలూరు అధ్యక్షుడు సుభాణి, కార్యకర్తలు ఇమ్రాన్, నాయబ్, ఫయాజ్, గౌస్, ఫరూక్ పాల్గొన్నారు.

Grams : " PRAKASAM BANK " Ph: 08592 -232667 , 233726
ది. ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., నెం. J. 551
(పోస్ట్‌బాక్స్ నెం.38) కేంద్ర కార్యాలయం : గవర్నర్ రోడ్డు, ఒంగోలు - 523001. (A.P.)
PDCCB
Email : ceo pksm@apcob.org

పత్రికా ప్రకటన

RBI వారి మార్గదర్శకాల ప్రకారం రెండు సంవత్సరాలు పొదుపు ఖాతాలలో (సేవింగ్స్ మరియు కరెంటు) ఖాతాదారుడి ద్వారా ఎటువంటి లావాదేవీలు జరుగకవున్న ఖాతాలను ఇన్ ఆపరేటివ్ అకౌంటులుగా (Inoperative) పరిగణించబడతాయి. సదరు సమాచారము సంబంధిత బ్రాంచీల యందు ఉంచబడియున్నది. ఖాతాదారులందరూ మీ అకౌంటు స్టేటస్ ను సరిచూసుకొని అవసరమైన KYC పత్రాలు సమర్పించి 30 దినములలోగా లావాదేవీలు జరిపి ఖాతాను పునరుద్ధరించుకొనవలెను.

అట్లు లావాదేవీలు జరుగని యెడల సదరు అకౌంటులను ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ముగింపు చేయుట జరుగునని తెలియపరచడమైనది.

ఇట్లు : ముఖ్యకార్యనిర్వహణ అధికారి, పి.డి.సి.సి. బ్యాంకు లి. ఒంగోలు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431

మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com